**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.07-2018.**

# ఇంటి యజమాని అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునకు సంవత్సరం జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.132/2015 సెక్షన్ 341, 353, 354, 506, 352 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, కుధ్దూస్ నగర్‌కు చెందిన కొల్లాబత్తుల శ్రీనివాసరావు(50)కు ది.13.07.2018న 4వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు సంవత్సరం పాటు జైలు శిక్ష విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కుధ్దూస్ నగర్‌కు చెందిన ఆకుల పద్మావతి(48) తను అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని తన భర్తలేని సమయంలో ది.16.04.2015వ తేది సుమారు 10.00 గంటల సమయంలో ఇంటికి వచ్చి తన భర్తను పిలవ మని అడుగగా తన భర్త డ్యూటీకి వెళ్ళినాడు అన చెప్పగా పై నిందితుడు ఆమెను అసభ్యంగా నోటికి వచ్చినట్లుగా తిట్టి ఆమెపై చేయి వేసి అమె బట్టలు చింపినట్లు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ శ్రీ టి.వి.నరేష్ కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, కుధ్దూస్ నగర్‌కు చెందిన కొల్లాబత్తుల శ్రీనివాసరావు(50)పై కేసు నిరూపించ బడటంతో, 4వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని గారు, ఈ రోజు అనగా ది.13.07.2018న నిందితునకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి హిమబిందు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఏడుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---